



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 25 జూన్ 2026 పేజీలు : 04


## వైసీపీలో రీఎంట్రీకి కె.వి.ఆర్. సన్నాహాలు

### జగన్‌ను కలిసిన నాయకుడు



వైయస్ జగన్‌తో కొండూరు వేణు

**హిందూపురం జూన్ 24 ప్రభాతవార్త**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురైన సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి పులివెందులలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలవడం ఆ పార్టీ వర్గాల్లో సంచలనంగా మారింది. పులివెందుల పర్యటనకు జగన్ వచ్చిన సందర్భంగా అక్కడి క్యాంప్ ఆఫీసులో హిందూపురానికి చెంది న కె.వి.ఆర్. మంగళవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి మాట్లాడారు. ఆ సమయంలో హిందూపురం పార్లమెంటరీ పరిశీలకులు రమేష్ రెడ్డి కూడా ఉన్నారు. పార్టీ హిందూపురం ఇంచార్జ్ దీపిక వేణురెడ్డి, వేణుగోపాల్ రెడ్డి ని కూర్చోబెట్టి వీరి మధ్య సయోధ్య చేయవచ్చు కదా అని రమేష్ రెడ్డి తో పాటు తన వ్యక్తిగత సహాయకులు సాంబశివారెడ్డి తో జగన్ పేర్కొన్నట్లు కొండూరు వేణుగోపాల్ రెడ్డి వర్గీయులు తెలిపారు. కాగా ఇదే అంశంపై ఇన్చార్జి వేణు రెడ్డి వర్గీయులు మాట్లాడుతూ సస్పెన్షన్ ఎత్తివేయాలని కొండూరు వేణు పార్టీ అధినేతను కోరాడని, దీపిక నాయకత్వం కింద పనిచేయాలని జగన్ స్పష్టం చేసినట్లు వారు పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో హిందూపురం నుంచి చైర్మన్ అభ్యర్థిగా బరిలో దిగుతానని, దీనికి అన్ని రకాల వ్యయ ప్రయాసలు భరించడానికి సిద్ధంగా ఉన్నానని కొండూరు వేణు అధినేతతో విన్నవించాడని వారు పేర్కొంటున్నారు. ఈ రెండు వర్గాల మధ్య తీవ్రమైన విభేదాలు ఎలా ప్రస్తుత రాజకీయ పరిణామాలను గమనిస్తే వైసిపిలోకి కె.వి.ఆర్ రీ యంట్రీ ప్రయత్నాలు జోరుగా చేస్తున్నట్టు అర్థమవుతుంది. కాగా సస్పెన్షన్ గురైన మరో ముఖ్య నాయకులు నవీన్ నిశ్చల్ కూడా వైసీపీలో పునరాగమనానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో వైసిపి రాష్ట్ర నేత సజ్జల రామకృష్ణారెడ్డి ని ఇటీవల నవీన్ కలవడం ఆ ఊహాగానలకు ఊతమిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన కుమ్ములాటల లక్షణాలు తీవ్రస్థాయికి చేరుకోవడంతో పార్టీ ఇంచార్జ్ దీపిక ఫిర్యాదు మేరకు కొండూరు వేణు, నవీన్ ను గతంలో పార్టీ సస్పెన్షన్ చేయగా స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సస్పెన్షన్ ఎత్తివేతకు వీరి ప్రయత్నాలు పొలిటికల్ సర్కిల్ లలో హాట్ టాపిక్ గా మారాయి. మరల వైసీపీలోకి ఆ ఇద్దరినీ తీసుకుంటే కీచులాటలు ప్రారంభమై ఎప్పటిలానే ఎన్నికల్లో తమ గెలుపు మరింత నల్లేరు పై నడకయినట్టేనని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## అనంతలో రాష్ట్రపతి పర్యటనపై ఫోకస్

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

వివరాలు 4 లో...









## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు..!

**- అగ్ని గుండంలోకి పచ్చని చెట్లు వేయద్దు - ఎండిన చెట్లే ఉపయోగిద్దాం - జాగృతం చేస్తున్న జన జాగృతి, అటవీ శాఖ**





కూడేరు మండలంలో పర్యావరణం పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం , అటవీ శాఖ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన దృశ్యం

**అనంతపురం క్రైమ్ జూన్ 24 ప్రభాతవార్త**

కళకళలాడే పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు.. మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.. అంటూ జన జాగృతి ఫౌండేషన్ సంస్థ వారు, అడవి శాఖ అధికారులు సంయుక్తంగా చేపట్టిన అవగాహన కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోంది. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పర్యావరణాన్ని పెంపొందించి జల వనరులను రక్షించాలని నినదించారు. ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని కోడేరు మండల వ్యాప్తంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు ఊపందుకున్నాయి. కుల మతాలకు అతీతంగా చేపట్టిన మొహరం పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అగ్నిగుండాల్లో పచ్చని చెట్లను వేయకూడదని పిలుపునిచ్చారు. కేవలం ఎండిన చెట్లు, ఎండిపోయిన మొద్దులు అగ్నిగుండంలోకి వేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మొహరం పండుగను ప్రతి ఒక్కరూ మతసామరస్యానికి ప్రత్యేకగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా జరుగుతోందన్నారు. జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన గూగూడు కుళాయి స్వామి మొహరం ఉత్సవాలు ఇప్పటికే కనుల పండువగా సాగుతున్నాయి. ఇందులో భాగంగానే ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ గ్రామాన పీర్ల కొలువు తీరాయి. కుల మతాలకు అతీతంగా అన్ని మతాలు అన్ని కులాల వారు భక్తిశ్రద్ధలతో పండుగ వేడుకను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. అయితే పీర్ల చావడి వద్ద ఏర్పాటుచేసిన అగ్నిగుండాల్లో భక్తాదులు కేవలం వాడిపోయిన ఎండిపోయిన చెట్లను మొద్దులను వేసి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని మిగతా 3 లో...

## నేడే తుంగభద్ర డ్యామ్ నూతన గేట్ల ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం

**- ప్రారంభోత్సవానికి ముగ్గురు సీఎంలు రాక - కొప్పల్ జిల్లా మునిరాబాద్ వద్ద సభ ఏర్పాట్లలో టీబీ డ్యాం అధికారులు బిజీ బిజీ**





**అనంతపురం, జూన్ 24, (ప్రభాత వార్త బ్యూరో)**

ఆంధ్ర ,కర్ణాటక, తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టు తుంగభద్ర జలాశయం నూతన గేట్లను గురువారం లాంఛనంగా ప్రారంభించేందుకు సర్వం సిద్ధమైంది. తక్కువ కాలంలోనే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో ఏళ్ల పాత గేట్ల స్థానంలో కొత్త గేట్లను అమర్చిన చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించేందుకు ముగ్గురు రాష్ట్ర ముఖ్యమంత్రిలు హాజరవుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. దక్షిణ భారత దేశంలోనే అత్యంత కీలకమైన అంతరాష్ట్ర సాగునీటి ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల జీవనాడి అయిన తుంగభద్ర జలాశయం (టీబీ డ్యామ్) సరికొత్త రికార్డుకు వేదిక కాబోతోంది. డ్యామ్‌కు కొత్తగా అమర్చిన 33 క్రెస్ట్ గేట్లను (స్పిల్‌వే గేట్లు) ఈ నెల 25న మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సంయుక్తంగా ప్రారంభించనున్నారు. ఈ అరుదైన చారిత్రక ఘట్టానికి కర్ణాటకలోని కొప్పల్ జిల్లా మునిరాబాద్ (డ్యామ్ పరిసర ప్రాంతం) మిగతా 4 లో...

## ధర్మవరంలో వైభవంగా మహాశాంతి ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాలు

**శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామివారిని దర్శించుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ఇలాంటి మహోత్సవాలు భక్తి, ఐక్యత, సంస్కృతి పరిరక్షణకు ప్రతీకలు - మంత్రి సత్యకుమార్ యాదవ్**



వేదమంత్రాల నడుమ శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానంలో మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు పూర్ణకుంభ స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు.



ప్రముఖ వైష్ణవ పీఠాధిపతి త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామివారి ఆశీస్సులు అందుకుంటున్న మంత్రి సత్యకుమార్ యాదవ్.

**ధర్మవరంటౌన్ , జూన్ 24 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానంలో 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే మహాశాంతి ప్రతిష్ఠ, జీర్ణోద్ధరణ, మహా సంప్రోక్షణ, కుంభాభిషేక మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవాల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాల్లో వేదపండితులు స్వాతి పుణ్యాహవచనం, నిత్య మాతృక హోమాలు, పంచసూత హోమాలు నిర్వహించారు. అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ జరిగింది. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, ధర్మవరం అభివృద్ధి, లోకక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయానికి చేరుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని మిగతా 3 లో...

## భూ రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మార్చాలి

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్**



వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జెసి

**శ్రీ సత్యసాయి జిల్లా , జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి**

భూ రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మార్చాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సిసిఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్, జెసి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీచేశారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లు (భూ బదిలీలు), ఇతర రెవెన్యూ దరఖాస్తు లను నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో జరుగు తున్న భూ సర్వే పనులను ఎప్పటికప్పుడు పర్యవే క్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సర్వే పరంగా ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని స్పష్టం చేశారు. రెవెన్యూ మరియు సర్వే సిబ్బంది క్షేత్రస్థాయిలో పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు జాప్యం లేని సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ భూముల మిగతా 4 లో...

## విద్య వ్యవస్థకు ప్రభుత్వం పెద్దపీట..

**- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు - ఉపాధ్యాయులకు ఓ పి ఎస్ అమలు చేసినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు - కోటి 26 లక్షలతో నిర్మించిన నూతన డీఈఓ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మాజీ మంత్రి పల్లె**



కొత్త చెరువులోనూతన డీఈఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి పల్లె



నూతన డీఈవో కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ ,ఎమ్మెల్యే మాజీ మంత్రి పల్లె ,డి ఈ ఓ దృశ్యం

**కొత్తచెరువు, జూన్ 24: ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేస్తూ విప్లవాత్మక మార్పులు తెస్తుందని పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారుశ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా విద్యాశాఖాధికారి (దీనివీ) కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సంయుక్తంగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం మిగతా 3 లో...

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పగడ్బందిగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎస్పీ పి జగదీష్.**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి ,కలెక్టర్,ఎస్పీ

**అనంతపురం కలెక్టరేట్ జూన్ 24 ప్రభాతవార్త**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పిసిఆర్ , పిఓఏ చట్టంపై జిల్లా విజిలెన్స్, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లా విజిలెన్స్ , పర్యవేక్షణ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన తన సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ కమీషన్ నుంచి వచ్చిన అర్జీలలో ఎన్ని అర్జీలపై చర్యలు తీసుకున్నారు అనేదానిపై వచ్చే సమావేశం నాటికి వివరాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న స్టడీ సెంటర్ ఆధునికరణను ఎంపీ నిధుల ద్వారా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడున్న భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద నమోదైన కేసులకు మిగతా 3 లో...

02ATP27.qxd:02ATP27.qxd 25/06/26 10:32 PM Page 1



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం జూన్ 24 ప్రభాతవార్త**

మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నాగభూషణ ఆహ్వానం మేరకు రాయదుర్గంలోని శ్రీ మద్దానేశ్వర స్వామి కళ్యాణమంటపంలో జరిగిన నాఘభూషణం వారి కుమారుడు నవీన్ కుమార్ వెడ్స్ లావణ్యల వివాహ వేడుకకు టీడీపీ నాయకులతో పాటు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. ఈకార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకుడు మల్లికార్జున. కన్వీనర్ పా లబండ్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఖజానాధికారి దృష్టికి తీసుకెళ్లిన కళ్యాణదుర్గం విశ్రాంత ఉద్యోగుల సంఘం - సమస్యల పరిష్కారానికి సానుకూల హామీ ఇచ్చిన జిల్లా ఖజానాధికారి రమణయ్య



జిల్లా ఖజానాధికారి రమణయ్యను కలిసి వినతిపత్రం అందజేస్తున్న కళ్యాణదుర్గం విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు

**కళ్యాణదుర్గం, జూన్ 24 ప్రభాతవార్త**

పెన్షనర్లు ఎదుర్కొంటున్న వివిధ అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కళ్యాణదుర్గం విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు జిల్లా ఖజానాధికారి రమణయ్యను కోరారు. బుధవారం కళ్యాణదుర్గం ఉప ఖజానా కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఖజానాధికారిని సంఘ అధ్యక్షుడు మల్లికార్జున, కార్యదర్శి తిప్పేస్వామి తదితరులు కలిసి పెన్షనర్ల సమస్యలపై వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెన్షనర్ల మరణానంతరం ప్రభుత్వం చెల్లించే అంత్యక్రియల ఆర్థిక సహాయం విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతోందని తెలిపారు. దీంతో మృతుల కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అలాగే కుటుంబ పెన్షన్ మంజూరు సమయంలో కుటుంబ పెన్షనర్ల పుట్టిన తేదీలను సక్రమంగా నమోదు చేయకపోవడం వల్ల 80 ఏళ్లు దాటిన వారికి వర్తించే అదనపు పెన్షన్ (Additional Quantum of Pension) ప్రయోజనాలు అందడం లేదని పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన వారికి వెంటనే ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన 30 నెలల కరువు భృతి (డీఏ బకాయిలు) ఇప్పటికీ అనేక మంది పెన్షనర్లు, వారి వారసుల ఖాతాల్లో జమ కాలేదని, దీనివల్ల వృద్ధులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి వినతిపై స్పందించిన జిల్లా ఖజానాధికారి రమణయ్య, పెన్షనర్ల సమస్యలను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉప ఖజానా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఏవైనా క్లిష్టమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా ఖజానాధికారి పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఉపాధ్యాయులు

**రాయదుర్గం జూన్ 24 ప్రభాతవార్త**

డీఎస్సీ 2003 చెందిన ఉపాధ్యాయులు బుధవారం రాయదుర్గం పట్టణంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అంతకుముందు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ 2003 నోటిఫికేషన్ ద్వారా ఎంపికకాబడి ఆలస్యం గా నియామకం పొందిన 7300 ఉపాధ్యాయులు, ఇదే కోవకి చెందిన 3700 ఉద్యోగులు సిపిఎస్‌లో కొనసాగుతున్నారు. పాత పింఛను కు అర్హత గల వీరు సుదీర్ఘ కాలం నుంచి ఓ పి ఎస్ ఇవ్వాలని , కేంద్ర ఉత్తర్వు 57 అమలు చేయాలని ప్రభుత్వాలకు వివిధ కార్యాచరణల ద్వారా మనవి చేశారు. గత ప్రభుత్వం వీరి సమస్య న్యాయమైనదని గుర్తించినపాటికీ, అమలు చేయలేదు. గౌరవ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారు ఈ సమస్య న్యాయ సమ్మతమయినది గా భావించి, రెండు దశాబ్దాల సమస్యను నేడు పరిష్కరించి, మొత్తం 11000 ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగులు నింపడంతో 2003 ఉపాధ్యాయులు థాంక్యూ సీఎం సార్ అంటూ ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో 2003ఉపాధ్యాయ ఫోరం జిల్లా కన్వీనర్లు మారుతి వర ప్రసాద్, కట్టయ్య,సంఘ నాయకులు వెంకటరామిరెడ్డి, రామాంజనేయులు, రామచంద్ర , హేమలత, చక్రప్ప , గుమ్మగట్ట రాయదుర్గం, హీరేహాళ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం



కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్ జూన్ 24 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని నానెప్ప నగర్ లో వెలసిన శ్రీ బాలాజీ ఆలయ 16వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఆలయంలో శ్రీవారి కళ్యాణం వైభవంగా జరిగింది. మొదట స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించిన అనంతరం స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు.



కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులు

అనంతరం వేదపండితుల నడుమ శ్రీవారి కళ్యాణోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

## లేపాక్షిలో రజక సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



రజక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్న దృశ్యం

**లేపాక్షి, జూన్ 24 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు ఆధ్వర్యంలో లేపాక్షి మండల నూతన రజక సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానికంగా నిర్వహించిన రజకుల సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. మండల గౌరవ అధ్యక్షులుగా చంద్రశేఖర్, కన్వీనర్‌గా మల్లికార్జున, అధ్యక్షులుగా బయన్నపల్లి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా నరేష్, కోశాధికారిగా జయరాం, ఉపాధ్యక్షులుగా నాగరాజు, లక్ష్మినారాయణ, రత్నమ్మ, సత్యనారాయణ, కిష్టప్పలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు మాట్లాడుతూ రజకుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నూతన కమిటీలు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. సమాజంలో రజక బంధువులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని రజకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులను పలువురు అభినందించారు.

## ప్రధానమంత్రి మోడీ పాలనపై ప్రజల 12 ఏళ్ల నమ్మకం విశ్వాసం

కేంద్ర ప్రభుత్వ పథకాలపై పెనుకొండలో ఎగ్జిబిషన్

**పెనుకొండ జూన్ 24 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలనపై దేశ ప్రజలు నమ్మకం, విశ్వాసం ఉంచారని బిజెపి నాయకులు తెలిపారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ పాలన 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం రాష్ట్ర ,జిల్లా బిజెపి నాయకుల చూసిన మేరకు పెనుకొండలోనీ అంబేద్కర్ సర్కిల్లో బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఎగ్జిబిషన్ నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి చేసిన సేవలు అభివృద్ధి కార్యక్రమాలను బీజేపీ యువమోర్చ శ్రీసత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ ఎగ్జిబిషన్ కార్యక్రమం ను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, మైనారిటీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదిక్ భాష, తెదేపా పట్టణం అధ్యక్షుడు శ్రీరామ్ యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎస్. గోపినాథ్, పట్టణ బీజేపీ అధ్యక్షులు మమత, సీనియర్ నాయకులు రామక్రిష్ణ ,మహిళ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అనురాధ,కూటమి నాయకులతో కలిసి ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిలు హరీష్, నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, జయకృష్ణ, సింధూ,కార్యదర్శిలు సాయికుమార్, వినీష్.ప్రదీప్, హితేష్.మహిళ మోర్చారాష్ట్ర నాయకులు భాగ్యమ్మ , జిల్లా.ఉపాధ్యక్షులు అనిత, జిల్లా కార్యదర్శి ముత్యాలమ్మ , రవి, హనుమంత్, పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి త్రినాథ్, యతిరాజ్, గోవింద్, బీజేపీ పార్టీ నాయకులు వివిధ మోర్చాలజిల్లా రాష్ట్ర పదాధికారులు యువమోర్చ జిల్లా పదాదికారుల తదితరులతో పాల్గొనడం జరిగింది.

## పాముకాటుతో వ్యక్తి మృతి

**బ్రహ్మసముద్రం. జూన్ 24 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుండిగాని పల్లి గ్రామనికి చెందిన అజ్జప్పగారి భీమప్ప పాముకాటుతో చికిచ్ప పొందుతూ బుధవారం కర్నూలు ప్రభుత్వ వైద్య సాల్నయ దుమ్మతి చెందిన సంఘటన చోటు చేసుకొన్నది గత 5రోజులక్రితం పొలంలో పాముకాటు వేయగా కల్యాణ దుర్గ్న. అనంతపుర్నర లో చికిచ్ప చేయించుకొన్నాడు విషమ్నిచడంతో కర్నూలు ప్రభుత్వంవైద్యశాలకు త రలించగా అచ్చట చికిత్స పొందుతూ బుధవారం మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## పరిశ్రమల స్థాపనకు వేగవంతంగా అనుమతులు ఇవ్వండి

రీజనల్ వర్క్‌షాప్‌ను విజయవంతం చేయండి ..జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి జూన్ 24, ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లాలో పరిశ్రమల స్థాపనకు వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత శాఖల అధికారులను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత సంవత్సరం విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సులో కుదుర్చుకున్న ఎంఒయు, ఎస్ఐపిబి ఒప్పందాల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఏపీఐఐసీ జెడ్ ఎమ్, డిఐసిజి ఎంలు సమన్వయంతో పనిచేస్తూ, త్వరితగతిన ఒప్పందాలు పూర్తి చేసుకున్న పరిశ్రమలు వీలైనంత త్వరగా ఉత్పత్తి దశకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో కొత్తగా ఎంఎస్ఎంఈలు (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు) స్థాపించే వారికి కావలసిన అవసరాలు, వసతులను అధికారులు దగ్గరుండి ఏర్పాటు చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న పరిశ్రమలకు రాయితీలను సకాలంలో మంజూరు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, పి.ఎం. విశ్వకర్మ లోన్ల పురోగతిని నిశితంగా సమీక్షించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ వారితో కలిసి ఎం ఎస్ ఎం ఈ లలో డిజిటల్ వారిగా సర్వేలు నిర్వహించాలని ఆదేశించారు.వచ్చే నెల జులై 6, 2026న జరగబోయే రీజనల్ వర్క్‌షాప్ "నేషనల్ లెవెల్ డిపార్ట్‌మెంట్ సమ్మిట్ ఆత్మనిర్భర్ భారత్ రక్షణ, పర్యావరణ పరిశ్రమలు ఎకోసిస్టమ్ ప్రమోషన్" గురించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈకార్యక్రమాన్ని జిల్లాలో అత్యంతప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో డీఎస్సీ జిఎం, ఏపీఐఐసీ జెడ్ఎం , ఎల్డిఎంనాబార్డ్ అధికారులు, డిప్యూటీ చీఫ్ఆఫ్ పరిశ్రమలు, జిల్లాఅధికారులు, ఆర్‌టిఐహెచ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కుళాయి పథకం భూమిపూజకు సన్నాహాలు

స్థలాన్ని పరిశీలించిన టీడీపీ నాయకులు, అధికారులు



ఇంటింటికి కుళాయి పథకం భూమిపూజ స్థలాన్ని పరిశీలిస్తున్న టీడీపీ, జనసేన నాయకులు,అధికారులు.

**కళ్యాణదుర్గం, జూన్ 24 ప్రభాతవార్త:**

కళ్యాణదుర్గం పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో చేపట్టనున్న సమగ్ర మంచినీటి పథకం పనులకు సన్నాహాలు వేగంగా జరుగు తున్నాయి. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందించేందుకు రూ.179 కోట్ల వ్యయంతో పీఏబీఆర్ డ్యామ్ నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు శుక్రవారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బుధవారం టీడీపీ, జనసేన నాయకులు మరియు అధికారులు పరిశీలించారు. భూమిపూజ జరగనున్న ప్రాంతాన్ని టీడీపీ నాయకుడు గోపి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వై.పీ. రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ రహిమాన్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు మాదినేని మురళి, జనసేన ఇన్‌చార్జి బాల్యం రాజేష్, కార్తీక్, అనిల్, ఆకుల రహిమాన్, ఇస్మాయిల్, వెంకటేశులు, దొణస్వామి, ఉమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, జిందాల్ సంస్థ ప్రతినిధులు తదితరులు సందర్శించి ఏర్పాట్లపై చర్చించారు. ఈ పథకం పూర్తయితే కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందు బాటులోకి వస్తుందని, ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నాయకులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రత్యేక చొరవతో ఈ భారీ ప్రాజెక్టు కార్యరూపం దాల్చుతోందని వారు పేర్కొన్నారు.

## ప్రశాంతంగా మొహరం వేడుకలు జరుపుకోవాలి



మొహరం సందర్భంగ అవగాహన ప్రస్తున్న ఎస్ఐ

**డి.హిరెహాళ్ జూన్ 24 ప్రభాతవార్త**

ఎలాంటి గొడ వలు లేకుండ ప్రశాంతంగ మొహరం వేడు కలు జరుపుకోవాలని ఎస్.ఐ. గురు ప్రసాద్ రెడ్డి పిలుపుని చ్చారు. బుధవా రం డి.హిరెహాళ్ మండలం కాదలూరు గ్రామంలో మొహరం పండుగను పురస్కరించుకొని తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలతో అవగాహన సదస్సు ఏర్పాటుచేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండ మొహరం వేడుకలు జరుపుకోవాలని ఎస్ ఐ సూచనలిచ్చారు. ఈ నేపథ్యంలో ఎస్.ఐ. మాట్లాడుతూ మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, మద్యం సేవించిన వ్యక్తులు అగ్నిగుండం వద్దకు రాకుండా కమిటీసభ్యులు తగిన తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నపిల్లలు గుండం సమీపానికి రాకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి తగిన సూచనలు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మొహరం వేడుకలు జరుపుకోవాలని ఆయన తెలిపారు. మొహరం వేడుకల సందర్భంగా ఏవైనా అనుకోని సంఘటనలు, ప్రమాదాలు సంభవిస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ఆయన గ్రామ పెద్దలకు, యువతకు తెలిపారు. ప్రజలు మొహరం వేడుకలను ఆస్వాదించాలని ఎలాంటి ఘర్షణలకు చోటు కల్పించకుండ పంతాలు, పట్టింపులు విడనాడి ఇతర ప్రాంతాల నుంచి మొహరం వేడుకలు తిలకించేందుకు వచ్చిన వారితో సఖ్యంగా మెలుగుతూ నిబంధనలు పాటిస్తూ మొహరం వేడుకలు జరుపుకోవాలని ఆయన తెలిపారు. మొహరం వేడుకల సందర్భంగా అగ్నిగుండం కోసం పచ్చని చెట్లు నరకకుండ, ఎండిన చెట్లను మాత్రమే తెచ్చి గుండంకు సమర్పించుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్.ఐ. ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. మొహరం వేడుకల సందర్భంగా ఎవరైనా కావాలనే శాంతి భద్రతలకు విభాగం కలిగిస్తే అలాంటి వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టి తగిన బుద్ధి చెబుతామని ఎస్.ఐ. ఈ సందర్భంగా హెచ్చరించారు.

## 1,99,376 మంది ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ

-నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి వి.మల్లికార్జునరెడ్డి



నియోజకర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్ఆర్‌సీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వి.మల్లికార్జున రెడ్డి

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) 2027 భాగంగా ఈనెల 15వ తేదీ నుండి ఉరవకొండ-149 అసెంబ్లీ నియోజకవర్గంలో మొదలైన ఇంటింటి సర్వేలో ఇప్పటివరకు మొత్తం 2,26,187 మంది ఓటర్ల కుగాను 1,99,376 మంది ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారంలను బీఎల్‌వోలు బీఎల్ఏలతోకలిసి అందించడం జరిగిందని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి వి.మల్లికార్జునరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రారంభమైన సర్వే జూలై 14 వరకు కొనసాగనుందన్నారు. నియోజకవర్గంలోని 260 పోలింగ్ స్టేషన్ల పరిధిలో బీఎల్‌వోలు, రాజకీయ పార్టీల బీఎల్ఏలతో కలిసి సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించి ఓటరు సమాచారం పూరించిన తరువాత ఓటరు ప్రస్తుత పాస్‌పోర్టు సైజ్ ఫోటోను అతికించి బీఎల్‌వోలు సేకరించి బీఎల్‌వోల యాప్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు ఉరవకొండ మండలంలో 60,492 మందికి, విడపనకల్లు మండలంలో 40,365 మందికి, వ జ్రకరూరు మండలంలో 35,141 మంది, బెలుగుప్ప మండలంలో 33,884 మందికి, కూడేరు మండలంలో 29,494 మందికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించడం జరిగిందని ఈఆర్‌వో తెలిపారు.

## ఏపీ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి

-పోస్టర్లను విడుదల చేసిన సీపీఎం, రైతు సంఘాల నాయకులు

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త**



రాష్ట్ర మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎం, రైతు సంఘాల నాయకులు

జూలై 3,4,5 తేదీల్లో ఏలూరులో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 23వ రాష్ట్ర మహాసభలను జయ ప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.మధుసూదన్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శీనప్ప, సిద్ధప్ప, కౌలు రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి.వెంకటేశులు, ఎ.రంగారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంవద్ద బుధవారం వారు మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభల చివరిరోజు జూలై 3న రైతు, ప్రజా ప్రదర్శన, కలెక్టరేట్ గ్రౌండ్‌వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, రైతులకు పంటనష్టం, బీమా అందించాలని, రాయితీలను అమలు చేయాలన్నారు. రైతు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి మహాసభల్లో రాబోవు 3 సంవత్సరాలకు సంబంధించి ఉద్యమాల కార్యచరణను రూపొందించుకోవడం జరుగుతుందని వారు వివరించారు.

## ద్విచక్రవాహనం ఢీకొనడంతో వ్యక్తికి గాయాలు

**కంబదూరు, జూన్ 24, ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలోని చెక్‌పోస్ట్ సమీపంలో ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి గాయపడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు ఆర్డీటీ కాలనీకి చెందిన నరసప్ప రోడ్డు ప్రక్కన నడుచుకుంటూ వెళ్తుండగా ద్విచక్రవాహనం ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో నరసప్పకు గాయాలు కావడంతో స్థానికులు వెంటనే కంబదూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించారు.అనంతరం గాయాల తీవ్రత దృష్ట్యా మెరుగైన వైద్యం కోసం కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సమాచారం.

## అక్రమ మద్యం విక్రయాలు, బహిరంగ మద్యం సేవనంపై కేసులు నమోదు



కణేకల్‌లో ఎక్సైజ్ శాఖ ఆకస్మిక తనిఖీలు

**కణేకల్, జూన్ 24 ప్రభాతవార్త:**

కణేకల్ మండలంలో అక్రమ మద్యం విక్రయాలు, రవాణా మరియు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనాన్ని అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు బుధవారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్. ఉమాబాయి ఆధ్వర్యంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు ఎస్. షేక్షావలి, ఏ. రమేష్‌తో పాటు సిబ్బంది మండలంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు.తనిఖీల సందర్భంగా కణేకల్ క్రాస్ వద్ద ఒక వ్యక్తి అక్రమంగా మద్యం సేవిస్తున్నట్లు గుర్తించి అతనిపై కేసు నమోదు చేశారు. అలాగే బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన మరో వ్యక్తిపై పబ్లిక్ కన్సంప్షన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఇదే సమయంలో కణేకల్ క్రాస్ పరిసర ప్రాంతాల్లోని మద్యం దుకాణాలు, గ్రామాల్లో ఉన్న ఏ-4 షాపులను తనిఖీ చేసి స్టాక్ వెరిఫికేషన్ నిర్వహించారు. నిల్వల వివరాలను పరిశీలించి రికార్డులతో సరిపోల్చారు. తనిఖీలలో ఎలాంటి అక్రమ నిల్వలు లేదా నిబంధనల ఉల్లంఘనలు గుర్తించలేదని అధికారులు వెల్లడించారు.అక్రమ మద్యం రవాణా, అనధికార విక్రయాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి చర్యలపై శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ సహకరించాలని, అక్రమ కార్యకలాపాల సమాచారం ఉంటే వెంటనే శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యాసామాగ్రి పంపిణీ

**గుత్తి, జూన్ 24 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని ఎల్ఎం పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం పూర్వ విద్యార్థులు విద్యాసామాగ్రిని పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు. 1972 బ్యాచ్‌లో విద్యను అభ్యసించిన విద్యార్థులు పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, బాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రేమావతి, పూర్వ విద్యార్థులు మల్లికార్జున, నాగేంద్ర, రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

## పర్యాటకులకు అందుబాటులోకి వచ్చేదెన్నడు..?

- మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రారంభానికి నోచుకోని నూతన స్నానపు గదులు, మరుగుదొడ్లు
- ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న భక్తులు - మల్లేశ్వర స్వామి ఆలయంలో కరువైన తాగునీరు

**కంబదూరు, జూన్ 24 ,ప్రభాతవార్త**



ఆలయ ఆవరణంలో నూతనంగా నిర్మించిన స్నానపు గదులు

కంబదూరు మండల కేంద్రంలోని పురాతన కమల మల్లేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన స్నానపు గదులు, మరుగుదొడ్లు ప్రారంభానికి నోచుకోకపోవడంతో భక్తులు, పర్యాటకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.35 లక్షల వ్యయంతో స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టగా, పనులు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. కమల మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో మండలంతో పాటు సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే తగిన సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరుగుదొడ్లు ఉన్న వాటిని ప్రారంభించకపోవడం కారణంగా భక్తులు బహిర్భూమికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాకుండా భక్తులకు తాగునీటి సౌకర్యం కూడా సరిగా లేదని, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ గదికి తాళాలు వేయడంతో తాగునీటి కోసం అవస్థలు పడాల్సి వస్తోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.నిర్మాణం పూర్తయిన సౌకర్యవంతమైన గదులు వినియోగంలోకి రాకపోవడంతో అవి దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయని, ఎమ్మెల్యే, ఎంపీ వెంటనే స్పందించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని పర్యాటకులు, స్థానికులు కోరుతున్నారు.

